చెలి శానిటరీ న్యాప్కిన్స్ తయారీలో మహిళలు

తయారీ దశలో ఉన్న శానిటరీ న్యాప్కిన్స్

- ఫ్యూర్ లోకల్ ప్రొడక్ట్ న్యాప్కిన్స్
- కార్పొరేట్‌కు దీటుగా శానిటరీ ప్యాడ్లను తయారుచేస్తున్న ఆడబిడ్డలు
- ఏ రంగంలోనైనా రాణిస్తారనే దానికి నిదర్శనం
- స్ఫూర్తిదాయక మహిళల విజయగాథ

ఆమె నేస్తం చెలి

వరంగల్, డిసెంబర్ 16: సుమారు 16 సంవత్సరాల క్రితం 10 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మహిళా పొదుపు సంఘం ఏర్పాటు చేసిన చింత రజిని దినదినాభివృద్ధి చెందారు. ప్రస్తుతం పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. రుద్రమదేవి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలిగా పనిచేస్తున్న ఆమె ఆత్మస్థైర్యంతో స్వయం గా రూ. 2 లక్షల పెట్టుబడి పెట్టి శానిటరీ న్యాప్కిన్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. కార్పొరేట్ సంస్థల పోటీని తట్టుకొని మార్కెటింగ్ రంగంలో అనుభవం లేనప్పటికీ ఆత్మ విశ్వాసంతో తమ ప్రొడక్ట్‌ను మార్కెటింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం స్వశక్తితో మహిళలు ఏర్పాటు చేసిన యూనిట్‌లో నెలకు 10వేల ప్యా కెట్లను తయారు చేస్తున్నారు. ప్రస్తుతం మహిళా సంఘాలకు విక్రయాలు చేస్తున్నారు.

తయారీలో శిక్షణ

గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ సంస్థ లకు చెందిన శిక్షకులు శానిటరీ న్యాప్కిన్స్ తయారీలో శిక్షణ ఇచ్చారు. కొంత మంది మహిళా సంఘం సభ్యులు అహ్మదాబాద్‌కు వెళ్లి అక్కడి అర్బన్ మేనేజ్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఇందులో శిక్షణ తీసుకున్నారు. హైజెనిక్ న్యాప్కిన్ ప్యాడ్ తయారీలో శిక్షణ పొందిన మహిళలు తమ సొంత పెట్టుబడితో యూనిట్‌ను ఏర్పాటు చేశారు. మెప్మా అందిస్తున్న సహకారంతో వారు న్యాప్కిన్ తయారీలో తమ దైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

10 మందికి ఉపాధి

చెలి శానిటరీ న్యాప్కిన్స్ యూనిట్‌లో 10 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. నెలకు రూ. 6500 వేతనంతో వీరు పనిచేస్తున్నారు. ప్రతి నెల సుమారు 5 వేల ప్యాకెట్లను ఉత్పత్తి చేస్తున్నారు. సొంత పెట్టుబడితో ఏర్పాటు చేసిన రుద్రమదేవి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు చింత రజిని యూనిట్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఆమె స్వయంగా లోకల్ మార్కెటింగ్ చేస్తూ ఉత్పత్తు లను విక్రయి స్తున్నారు. ప్రతి నెలా సుమారు 5 వేల ప్యాకెట్‌ల వరకు విక్రయిస్తున్నారు.

మార్కెటింగ్‌కు సిద్ధంగా చెలి శానిటరీ న్యాప్కిన్స్

అనేక ప్రత్యేకతలు

చెలి శానిటరీ న్యాప్కిన్స్‌లో అనేక ప్రత్యేకతలున్నాయి. పూర్తి హైజెనిక్ శానిటరీ ప్యాడ్స్‌ను తయారు చేస్తున్నారు. మహిళలే స్వశక్తితో తయారు చేస్తున్న న్యాప్కిన్ ప్యాడ్స్‌లో అనేక జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. వీటి తయారీలో డర్‌ఫల్ షీట్‌ను వినియోగించడం ప్రత్యేకత. ఎలాంటి బ్యాక్టీరియా ఉండ కుండా ప్యాక్ చేసే ముందు న్యాప్కిన్‌ను గటనర్ల పాటు స్టెరిలైజేషన్ చేస్తారు.

గ్రేటర్ కార్పొరేషన్ చేయూత

చెలి న్యాప్కిన్స్ ఉత్పత్తులను గ్రేటర్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తున్నది. ప్రతి 1250 ప్యాకెట్లను కొను గోలు చేసి ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు అందజేస్తున్నది. దీంతో పాటు స్థానిక మార్కెట్‌తో మార్కెటింగ్ చేస్తూ నిలదొక్కుకుంటున్నారు.

ప్లాస్టిక్ రహిత ప్రొడక్ట్

ఈ శానిటరీ న్యాప్కిన్స్ పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా తయారు చేస్తున్నారు. న్యాప్కిన్స్ ప్యాడ్స్‌తో పాటు కవర్ ప్యాకింగ్ పేపర్‌తో తయారు చేస్తున్నారు. మార్కెట్‌లో లభిస్తున్న ఖరీదైన కార్పొరేట్ సంస్థలు తయార రు చేస్తున్న శానిటరీ న్యాప్కిన్ ప్రొడక్ట్‌లు ప్లాస్టిక్ ప్యాకింగ్‌లను వినియోగిస్తున్నారు. లోకల్ బ్రాండ్‌గా మార్కెట్‌లోకి వచ్చిన 'చెలి' న్యాప్కిన్స్ ప్యాడ్స్‌ను పూర్తిగా కాటన్‌తో రూపొందించడం ప్రత్యేకత.

శానిటరీ న్యాప్కిన్స్‌ల స్టెరిలైజేషన్

ప్రభుత్వ సంస్థలు సహకరించాలి

సొంత పెట్టుబడితో ఉపాధి రంగంలోకి అడుగు పెట్టిన మాకు ప్రభుత్వం చేయూత అందించాలి. ప్రభుత్వం చెలి హైజెనిక్ ప్రొడక్ట్‌లను కొనుగోలు చేయాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థినులకు వీటిని అందించేలా అవకాశం కల్పించాలి. ప్రభుత్వం చేయూత అందిస్తే మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తాం. ప్రభుత్వం రుణ సహాయం అందిస్తే మరికొంత మందికి ఉపాధి కల్పించి వ్యాపారాన్ని మరింత విస్తరిస్తాం. భవిష్యత్‌లో 20వేల ప్యాకెట్లను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రాబోయే రోజు ల్లో మహిళలకు న్యాప్కిన్స్ తయారీలో శిక్షణ ఇస్తాం. ప్రస్తుతం ప్రొడక్ట్ మార్కెటింగ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. షాపింగ్ మాల్స్‌లో మార్కెటింగ్ కోసం కృషి చేస్తున్నాం. ఇందుకు కార్పొరేషన్, మెప్మా అధికారులు చేయూత అందిస్తే మార్కెటింగ్‌లో మరింత ముందుకు పోతాం.

- చింత రజిని, రుద్రమదేవి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు

శాయంపేట : వేరుకుళ్లు రోగంతో ఎండిపోయిన మిర్చి

చేతికొచ్చే సమయంలో పత్తిపంటను చీడపీడలు ఆశిస్తుండడం, మరోవైపు మక్క, మిరపకు కత్తెర, వేరుకుళ్లు, ఎర్రనల్లి తీవ్ర నష్టం కలిగిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ ప్రభావంతో మూడు పంటలపైనా చీడపీడలు దాడి చేస్తుండగా నివారణ చర్యలు తీసుకున్నా ఫలితం లేదని వాపోతున్నారు. -కేసముద్రం/శాయంపేట, డిసెంబర్ 16

పంటలకు ఆపద

పత్తి, మక్క, మిరపపై చీడపీడల దాడి

- చేతికొస్తున్న తెల్లబంగారంపై తీవ్ర ప్రభావం
- మక్కను తొలుస్తున్న 'కత్తెర'.. వేరుకుళ్లు, ఎర్రనల్లితో మిర్చికి దెబ్బ
- పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం శూన్యం
- ఆందోళనలో రైతాంగం

మక్కకు 'కత్తెర'

మక్క పంటకు కత్తెర పురుగు తీవ్ర నష్టం కలిగిస్తున్నది. ఎండాకాలంలో 30 రోజులు జీవించే ఈ కీటకం, చలికాలంలో 3 నెలల పాటు బతికి ఉంటుంది. ఒక్కో ఆడ పురుగు 1500 నుంచి రెండు వేల దాక గుడ్లు పెడుతూ సంతతిని వేగంగా విస్తరింపజేస్తుంది. సరైన సస్య రక్షణ చర్యలు తీసుకుంటే పురుగును అరికట్ట వచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పంట వణికిన వెంటనే ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు ఉనికిని గమనించాలని, చేను నలుమూలలా పరిశీలించి పురుగు ఆశించిన మొక్కలను గుర్తించాలని, ఆలస్యంగా సాగు చేసిన మక్కను పురుగు ఎక్కువగా ఆశిస్తుందని చెబుతున్నారు. కేసముద్రం మండల వ్యవసాయాధికారి వెంకన్న మాట్లాడుతూ పంట సాగు చేసిన నెల లోపు మెటారైజియం ఎన్తెసోప్లియో 5 గ్రాములను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేస్తే లార్వా దశను నివారించవచ్చును సూచించారు. ఇన్‌ఆక్కీకార్బో, ల్యాండాసైలిథ్రిన్, సైయొనోసైడ్, మిథాక్సీస్పైనోజెడ్ వంటి వాటిని పిచికారీ చేయాలన్నారు. గ్రాము లార్వన్‌ను లీటర్ నీటిలో నీమ్ ఆయిల్‌ను కలిపి పిచికారీ చేస్తే ఫలితం ఉంటుందన్నారు.

కేసముద్రం : కత్తెర పురుగు సోకిన మక్క

శాయంపేట : పత్తి కాయలోపల గులాబీ రంగు పురుగుల దాడి

పత్తిపై గులాబీ రంగు పురుగు దాడి

ఇటీవలి వర్షాల కారణంగా పత్తికి తెగుళ్లు ఆశించాయి. గులాబీ రంగు పురుగు తీవ్రంగా దాడి చేస్తున్నది. ఈ క్రమంలో దిగుబడి లేక రైతులు దిగులు చెందుతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు, ప్రస్తుతం పత్తిని ఏరుతున్నారు. ఎకరాకు రూ.25వేలకుపైగా పెట్టుబడి పెట్టారు. కొందరు రైతులు ఇంకా క్రాప్ ఏరలేదు. గులాబీ పురుగు కాయలోనికి ప్రవేశించి దూదిపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో కాయ నల్లబడి ఖాళీ గుల్ల అవుతోంది. కొందరు రైతులు పలు మార్లు పత్తి ఏరినా పురుగు ఆశించిన పంటను ఏరేందుకు సాహసించడం లేదు. ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశిస్తే చీడపీడలతో తీవ్ర నష్టం వస్తోందని ఆవేదన చెందుతున్నారు. నివారణ కోసం పురుగు మందులు కొట్టినా ఫలితం లేదని మానేశామని చెబుతున్నారు.వ్యవసాయ అధికారులు అందుబాటులో లేక పోవడంతో చీడపీడల నివారణ చర్యలు చేపట్టడం లేదని అంటున్నారు. ఎకరం విస్తీర్ణంలో కనీసం ఐదారు క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఈక్రమంలో ముందుగానే గులాబీ రంగు పురుగును గుర్తించి లింగాకర్షక బుట్టలతో నివారణ చర్యలు తీసుకుంటే బాగుండేదని అధికారులు సూచిస్తున్నారు.

శాయంపేట : గులాబీ పురుగు సోకిన పత్తి పంట

వేరుకుళ్లు, ఎర్రనల్లితో మిర్చికి దెబ్బ

వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికొచ్చే సమయంలో మిరపపై వేరుకుళ్లు, ఎర్రనల్లి దాడి చేసి తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. ఇటీవలి వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా తెగుళ్ల సోకి మిరప పంట దెబ్బతింటున్నది. శాయంపేట మండలంలోని నర్సింహులపల్లి, గట్టకాసిపర్తి గ్రామాల పరిధి మిర్చి రైతులు తెగుళ్లతో ఆగమవుతున్నారు. నివారణ మార్గాలు చూపిస్తిన వ్యవసాయ అధికారులు అందుబాటులో లేరని ఆందోళన చెందుతున్నారు. పురుగు మందులు పిచికారీ చేసినా ప్రయోజనం లేదని చెబుతున్నారు. ఎకరా మిర్చి పంటకు రూ.2లక్షల వరకు ఖర్చుచేసినట్లు నర్సింహులపల్లి రైతు కే నాగరాజు తెలిపారు. దిగుబడి వచ్చే సమయంలో ఎర్ర నల్లి దాడి చేయడంతో పంట ఎదుగుదల ఆగిపోయింది. వేరుకుళ్లు సోకి పంట సాళ్లు చనిపోయాయి. మిర్చిపై నల్లి, ముడత పోయేందుకు, పంట ఎదిగేందుకు పురుగు మందు కొట్టినా ప్రయోజనం లేదని రైతులు వాపోతున్నారు.

నేత్రదానం.. ముచ్చర్ల ఆదర్శం..

- రవీందర్ చొరవతో 60కి చేరిన దొనర్ల సంఖ్య
- ప్రజల్లో అవగాహన కల్పించిన ఫలితం
- రాష్ట్రంలో గ్రామానికి ప్రత్యేక గుర్తింపు

హనుమకొండ, డిసెంబర్ 16 : నేత్రదానం.. మరో ఇద్దరికి చూపునిస్తుందనే నినాదాన్ని ఆయన ప్రజల్లోకి తీసుకెళ్లారు. కళ్లు దానం చేయడంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించి చైతన్యం తీసుకొచ్చారు. తొలుత తన తల్లి నేత్రదానంతో మొదలు పెట్టి ఇవాళ 60కి చేరడంలో ముచ్చర్లవాసి, ఎస్సారెస్పీలో డీఈ మండల రవీందర్ కూసిన దొరవ అభినందనీయం. ఫలితంగా నేత్రదానంలో హనుమకొండ మండలం ముచ్చర్ల గ్రామం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది.

రవీందర్

రవీందర్ ఎస్సారెస్పీలో డీఈగా పనిచేస్తూనే ప్రజలకు ఏదైనా చేయాలనేకునేవారు. ఈ క్రమంలో ముచ్చర్లలో 2013లో లయన్స్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. తన తల్లి మృతిచెందిన సమయంలో ఆమె నేత్రాలను దానం చేశారు. అలాగే గ్రామ ప్రజల్లో, ముఖ్యంగా మహిళలకు నేత్రదానంపై అవగాహన కల్పిస్తూ వచ్చారు. ఇలా 15మంది మహిళలను లయన్స్ క్లబ్‌లో చేర్పుకొని వారికి నేత్రదానం ఆవశ్యకతను వివరించారు. ఇందుకుగాను తెలంగాణ నేత్ర అవయ శరీర దాతల అసోసియేషన్(వరంగల్) అధ్యక్షుడు కొండెడ్డి మల్లారెడ్డి సహకారం తీసుకున్నారు. ఆయనతో ముచ్చర్ల సహా చుట్టుపక్క గ్రామాల్లో, వారి బంధువుల్లో ఎవరు చనిపోయినా వారి ఇంటికి వెళ్లి నేత్రాలను దానం చేయడం వల్ల కలిగే మేలు వివరించేవారు. మరో ఇద్దరికి చూపు వస్తే వారు లోకాన్ని చూస్తారని చెప్పి చైతన్యం తీసుకొచ్చారు. ఇలా చాలామంది ముందుకొచ్చి నేత్రదానం చేస్తుండడంతో ఇప్పటివరకు 60కి పైగా పూర్తయ్యాయి. ఫలితంగా ముచ్చర్ల గ్రామం రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందింది. చనిపోయిన వ్యక్తి నుంచి 8గంటల లోపు వారి నేత్రాలను వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ఎల్‌వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణుల ద్వారా సేకరించి హైదరాబాద్‌లోని ఎల్‌వీ ప్రసాద్ దవాఖానకు తరలిస్తారు. సంస్థ సభ్యులు మృతిచెందిన కుటుంబ సభ్యులకు 11వ రోజున అభినందన సభ ఏర్పాటుచేసి వారికి అభినందన పత్రాన్ని అందజేస్తారు.

రవీందర్, క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న స్వచ్ఛంద సంస్థలు (ఫైల్)

గుట్టకు సమీపంలో ఏర్పాటు చేసిన హోటల్ గది

హోటల్‌లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్

ఫెరియాడో రిసార్ట్స్‌కు ఫిదా..

- పర్యాటకులను ఆకర్షిస్తున్న అధునాతన హోటల్లు
- కేసీఆర్ సర్కారు హయాంలో అద్భుతంగా నిర్మాణం

తాడ్వాయి, డిసెంబర్ 16 : అధునాతన హంగులతో నిర్మించిన ఫెరియాడో రిసార్టులు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధిలో భాగంగా కేసీఆర్ సర్కారు అద్భుతంగా తీర్చి అందుబాటులోకి తీసుకొచ్చింది. అభయారణ్యంలో ల్గరీ లుక్‌తో విలాసవంతమైన గదులను ఇందులో ఏర్పాటుచేయడంతో దేశం నుంచే గాక విదేశీ పర్యాటకులు సైతం వచ్చి విడిది చేస్తున్నారు. ఇవి ములుగు జిల్లాలోని తాడ్వాయి, బొగత ప్రాంతాల్లో ఉన్నాయి. ఇక్కడి హరిత హోటల్‌ను గతేడాది గుజరాత్‌కు చెందిన ఓ సంస్థకు లీజుకు ఇవ్వగా స్విమ్మింగ్ పూల్ సహా హోటల్ ప్రాంగణాన్ని, గదులను ఆకర్షణీయంగా, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పర్యాటకుల తాకిడి పెరిగింది. ఈ హోటల్‌లో గది దొరకాలంటే వారం రోజుల ముందే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రకృతిలో ఆహ్లాదంగా ఉన్న ఈ హోటల్‌కు వచ్చేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అలాగే ఇందులో బర్డ్‌డే పార్టీలు, ఇతర వింటులు చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో హైదరాబాద్ సహా ఇతర నగరాల నుంచి పర్యాటకులు క్యూకడుతున్నారు.

పర్యాటకులు విడిది చేసే గది